దుర్గం.. అభివృద్ధిలో ఆదర్శం

- సీఎం వైఎస్ జగన్ చొరవతో మారిన రూపురేఖలు
- డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.369.62 కోట్లు వ్యయం
- అభివృద్ధి పనులకు మరో రూ.130.2 కోట్లు ఖర్చు

రాయదుర్గం: టీడీపీ హయాంలో అభివృద్ధిలో వెనుకబడిన రాయదుర్గం పట్టణం..వైఎస్సార్‌సీపీలో అధికారంలోకి రాగానే ప్రగతి పట్టాలపై పరుగులు తీస్తోంది. గత 58 నెలల పాలనా కాలంలో అన్ని విధాలుగా అభివృద్ధికి నోచుకుంది. రహదారుల రూపురేఖలు మారాయి. డ్రెయినేజీలు నిర్మాణమయ్యాయి. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు వెలిశాయి. అన్నదాతల కోసం అగ్రిల్యాబ్ ఏర్పాటయ్యింది. నాడు–నేడు కింద ప్రభుత్వ పాఠశాలకు కార్పొరేట్ స్థాయి హంగులు వచ్చాయి. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న నీటి సమస్య పరిష్కారమైంది.

రోడ్ల అభివృద్ధి..

రాయదుర్గంలోని వినాయక సర్కిల్ నుంచి బళ్లారి రోడ్డులో కుంటు మారెమ్మ ఆలయం వరకు అధ్వానంగా ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మోక్షం లభించింది. రూ.1.55 కోట్లతో ఆరు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణమైంది. 18 వార్డు సచివాలయాల పరిధిలోనూ రూ.4.88 కోట్లతో 41 సీసీ రోడ్లు నిర్మించారు. మరో నాలుగు రోడ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయి. పట్టణంలో మట్టి రోడ్డు ఎక్కడా కనిపించదు.

రాయదుర్గంలో జరిగిన అభివృద్ధి ఇలా..

నాడు–నేడు (మొదటి విడత)లో భాగంగా 22 పాఠశాలలను రూ.4.88 కోట్లతో అధునాత హంగులతో తీర్చిదిద్దబడ్డాయి. రెండో విడతలోనూ మరో 8 పాఠశాలలను రూ.1.86 కోట్లతో అభివృద్ధి చేశారు. రూ.1.5 కోట్లతో 12 డ్రైనేజీల నిర్మించారు. ఎస్‌ఎఫ్‌సీ నిధుల ద్వారా రూ.1.18 కోట్లతో మొలకాల్మూరు రోడ్డులో మురుగుకాలవ నిర్మాణం పూర్తి చేశారు. అమృత్–2 పథకం ద్వారా చేపట్టే రెండు పనులకు రూ.57.35 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. చెత్తసేకరణకు ఈ–ఆటోల కోసం రూ.49 లక్షలు, ఎంపీ ల్యాడ్స్ కింద రూ.40 లక్షలు వెచ్చించారు. రోడ్ల నిర్మాణాలకు రూ.15 కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ముంపు ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారానికి రూ.20 కోట్లు జగనన్న ప్రభుత్వం విడుదల చేసింది. పుట్టప్పతోట వద్ద డ్రైనేజీ నిర్మాణం పూర్తయింది. నీటిసఫరా కోసం రూ.1.5 కోట్లు ఖర్చు చేశారు. మున్సిపల్ షాపింగ్ కాప్లెంక్స్ నిర్మాణం, ప్రసన్న వేంకటేశ్వరుడి ఆలయంలో అభివృద్ధికి రూ.4.5 కోట్లు వెచ్చించారు.

అధునాతన వైద్యసేవలు:

పేద ప్రజలందరికీ అధునాత వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. పట్టణంలో సీఎస్‌సీగా ఉండే వైద్యశాలను ఏరియా ఆస్పత్రిగా మార్చి రూ.17 కోట్లతో నూతన ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేశారు. అన్ని రకాల వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చారు. పట్టణ శివారులో గౌడ, బీటీపీ, భంభం స్వామి లేఔట్లలో రూ.2.40 కోట్లతో మూడు అర్బన్ హెల్త్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఊళ్లను తలపిస్తున్న జగనన్న కాలనీలు: పట్టణ పరిధిలోని 14 జగనన్న లేఔట్లు ఏర్పాటయ్యాయి. వీటిలో 2,304 మందికి విలువైన ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది.

డీబీటీ, నాన్ డీబీటీ ఇలా : పట్టణంలోని 32 వార్డులకు 18 వార్డు సచివాలయాలు ఏర్పాటయ్యాయి. వీటి పరిధిలోని డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.369.62 కోట్లు అభివృద్ధి, సంక్షేమానికి ఖర్చుచేసింది. ఇంత పెద్ద మొత్తంలో నిధులు సమకూరడం ఇదే మొదటిసారి.

దాహం తీర్చిన భగీరథుడు వైఎస్సార్ :

రాయదుర్గంలో వేసవి వస్తే చాలు .. ప్రజలు నీటి కష్టాలుండేవి. మహానేత వైఎస్సార్ చలువతో శాశ్వత పరిష్కారం లభించింది. హెచ్‌ఎల్‌సీ బోర్డులో 0.2 టీఎంసీల నీటికి కేవలం తాగునీటి కోసం అలికేట్ చేయించారు. కణేకల్లు వద్ద సమ్మర్ స్టోరేజీ నిర్మించి, అక్కడి నుంచి నాలుగు పంప్‌హౌస్‌లు ఏర్పాటుకు రూ.52 కోట్లు ఖర్చు చేశారు. సుమారు 27 కిలో మీటర్ల మేర పైప్‌లైన్ తవ్వించారు. ఈ పథకం టీడీపీ హయాంలో అటకెక్కింది. సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక చొరవతో సమృద్ధిగా నీరందించేలా పాలకపక్షం కృషి చేస్తోంది.



భం భం స్వామి లేఔట్ లో అధునాతన హంగులతో నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్


ప్రారంభానికి సిద్ధమైన వంద పడకల ఆస్పత్రి

రాయదుర్గం మున్సిపాలిటీ సమాచారం	
పట్టణ జనాభా	70 వేలు
వార్డులు	32
వార్డు సచివాలయాలు	18
డీబీటీ - నాన్ డీబీటీ ద్వారా నిధులు	రూ. 369.60 కోట్లు
అభివృద్ధి పనుల కోసం	రూ. 130.2 కోట్లు
మున్సిపాలిటీ ఓటర్లు	53,439
స్త్రీలు	27,615
పురుషులు	25,808

పేదల తలరాత మార్చాలన్నదే జగన్ లక్ష్యం



పేదల తలరాత మార్చలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం. గత 58 నెలల కాలంలో పట్టణంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో నిలిచిపోతుంది. టీడీపీ హయాంలో కాలవ మంత్రిగా చేసినా ఈ అభివృద్ధిని ప్రజలు చూడలేదు. ముంపుకాలనీల్లో శాశ్వత పరిష్కారం కోసం రూ.20 కోట్లు నిధులు విడుదలయ్యాయి. అధికారం చేపట్టగానే పనులు పూర్తి చేయిస్తాం. ప్రతి కుటుంబానికీ మేలు జరిగింది. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఉంటేనే ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుంది. రాయదుర్గం మరింత సుందరంగా, ఆదర్శవంతంగా మారుతుంది.

– మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాయదుర్గం


రాయదుర్గంలో సుందరంగా మారిన బళ్లారి రోడ్డు


మొలకాల్మూరు రోడ్డులో పూర్తయిన డ్రెయినేజీ


డ్రైవర్స్ కాలనీలో పూర్తయిన సీసీ రోడ్డు


మున్సిపల్ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్

క్లుప్తంగా

చంద్రబాబూ.. నీచ రాజకీయాలు మానుకో


మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందనశివాజీ

కళ్యాణదుర్గం రూరల్: చంద్రబాబు నీచ రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందనశివాజీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజల కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు.. సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి వలంటీర్ల ద్వారా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రజలకు మంచి చేస్తుంటే ఓర్వలేక టీడీపీ అధినేత చంద్రబాబు.. కోర్టుకెళ్లి వలంటీర్ల వ్యవస్థను రద్దు చేయించారన్నారు. సంక్షేమ పథకాలను అడ్డుకున్నారన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకురాలు దివ్య, మంజుళ, భారతమ్మ, ఈరమ్మ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు దుకాణాల్లో అక్షయ తృతీయ సందడి


జ్యువెలరీ షాపులో బంగారు కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని బంగారు దుకాణాల్లో శుక్రవారం అక్షయ తృతీయను పురస్కరించుకొని కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. గతేడాది బంగారు ఆర్నమెంట్ ధర రూ.52 వేలు ఉండగా, ప్రస్తుతం బంగారు ధర రూ.66 వేలు ఉంది. ప్రస్తుతం 24 క్యారెట్ల ధర రూ.73 వేలు పలుకుతోంది.

వాల్మీకికి ఇచ్చే గౌరవం ఇదేనా?

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడులో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ శుక్రవారం ప్రచారం చేశాడు. ప్రచారం ప్రారంభించే ముందు వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేయడం ఆనవాయితీ. అయితే కాలవ భరత్, నాయకులు వాల్మీకి మహర్షికి నివాళులర్పించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఓటర్లను ప్రలోభపెడుతున్న టీడీపీ నాయకులు

కుందుర్పి: మండల వ్యాప్తంగా టీడీపీ నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఒక్కో ఓటుకు రూ.3వేలు కాదంటే..రూ.4వేలు ఇస్తాం టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని బలవంతపెడుతున్నట్లు స్థానికులు అంటున్నారు. రెండురోజులుగా వేలాది రూపాయలు డబ్బులు పంచుతూ ఓటర్లకు గాలం వేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఓ స్థాయి కార్యకర్తలకు ఏకంగా రూ.10వేలు ఇచ్చి, పార్టీ కండువాలు కప్పుతున్నారు. టీడీపీ మోసపూరిత వాగ్దానాలు, హామీలను గమనించిన వారు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని ఎంపీపీ నాగరాజు, జెడ్పీటీసీ రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి తదితరులు చెప్తున్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

కంబదూరు: ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన గొల్లపల్లి, ములకనూరు, చెర్లోపల్లి, పాళ్లూరు, వెంకటంపల్లి, తిప్పేపల్లి, నూతిమడుగు గ్రామాల్లో ఎస్‌ఐ ఆంజనేయుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

బ్రహ్మసముద్రం : ప్రశాంత ఎన్నికలే లక్ష్యమని కళ్యాణదుర్గం రూరల్ సీఐ నాగరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి, పాలవెంకటాపురం గ్రామాల్లో ఎస్‌ఐ పరశురాముడు ఆధ్వర్యంలో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

ఘనంగా బసవ జయంతి

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు గ్రామంలో బసవ జయంతి వేడుకలను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, బసవేశ్వరుడి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి వీధుల్లో ఊరేగించారు.

దోపిడీదారుడిని ఇంటికి సాగనంపండి


కొత్తూరు రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య చిత్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు

- ఎన్నికల రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: ఈనెల13న జరిగే ఎన్నికల్లో దోపిడీదారుడు, టీడీపీ అభ్యర్థి అమిలినేనిని సాగనంపాలని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య ఓటర్లను కోరారు. శుక్రవారం కళ్యాణదుర్గం మండలంలోని మల్లిపల్లి, లక్ష్మీపురం, తిమ్మగానిపల్లి, పాలవాయి, మల్లాపురం, కొత్తూరు, కామక్కపల్లి, బోయలపల్లి, దాసంపల్లి, నారాయణపురం, గాజుల పల్లి గ్రామాల్లో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తలారి రంగయ్య మాట్లాడుతూ తాను రాష్ట్ర స్థాయి ఉద్యోగాన్ని వదిలి ప్రజా సేవ చేసేందుకు వచ్చానన్నారు. ఎంపీగా సేవలందించినందుకు సీఎం జగనన్న మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా సేవకుడు కావాలా.. దోపిడీదారుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ బోయ మంగమ్మ మాట్లాడుతూ ప్రతి మహిళకూ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మాజీ మేయర్ రాగే పరుశురాం, జెడ్పీటీసీ బొమ్మన్న, కురబ సంఘం తాలూకా అధ్యక్షుడు దొణస్వామి, పార్టీ అధికార ప్రతినిధి తలారి వెంకటేశులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జేసీఎస్ మండల కన్వీనర్ ఆంజనేయులు, పార్టీ మండల కన్వీనర్ సర్వోత్తమ్మ, చందన శివాజీ, మిద్దె కుళ్లాయప్ప, ఆయా గ్రామాల సర్పంచులు నాగరత్నమ్మ, నాగమణి, దురుగమ్మ, సుగుణమ్మ, వెంకటేష్ నాయక్, నగేష్‌నాయక్, ఎంపీటీసీలు లింగమ్మ, సతీష్‌లతో పాటు పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, ఓబిలేశు, చిత్తయ్య, రామ్మూర్తి, విరుపాక్షి, శీనా నాయక్, గోపాల్, పాతన్న, మల్లికార్జున, రవి, బాబు, ఫణి, గంగప్ప, మల్లికార్జున, రామాంజనేయులు, మల్లన్న, హనుమంతరాయుడు, నారాయణరెడ్డి, చంద్ర పాల్గొన్నారు.


నారాయణపురంలో రోడ్ షోకు హాజరైన ప్రజలు

విశ్వసనీయతకు పట్టం కట్టండి




దేవగిరిలో రోడ్‌షోకు హాజరైన ప్రజలకు అభివాదం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి . ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

- రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

గుమ్మఘట్ట: ఈనెల 13న జరిగే ఎన్నికల్లో విశ్వసనీయతకు పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కోరారు. మండలంలోని తాళ్లకెర,కోనాపురం, బీటీపీ, కేపీ కుంట, కృష్ణాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. వైఎస్సార్‌సీపీ పేదల ప్రభుత్వమన్నారు. విద్య,వైద్యం , వ్యవసాయం రంగాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి దేశంలోనే రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారన్నారు. బీటీ ప్రాజెక్టుకు సాగునీరు తీసుకొచ్చి, రైతులకుఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అన్ని వర్గాల ద్రోహి చంద్రబాబు: అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన చంద్రబాబు నమ్మకద్రోహి అని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు, కాలవ శ్రీనివాసులుకు ఎవరూ సాటిరారన్నారు. టీడీపీ ప్రభుత్వం దోపిడీలు, అవినీతి అక్రమాలు రాజ్యమేలాయన్నారు. కార్యక్రమంలో రాయదుర్గం పరిశీలకుడు పామిడి వీరాంజనేయులు, మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, సర్పంచ్ జయమ్మ, ఎంపీటీసీలు పద్మ, గౌరమ్మ, తాళ్లకెర వీరభద్రారెడ్డి, ఆర్టీ లక్ష్మీకాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, బీటీపీ గోవిందు, మోహన్‌రెడ్డి, షేక్షావలీ, నారాయణరెడ్డి, బీటీపీ హనుమంతు, తిమ్మారెడ్డి, తిప్పేస్వామి, వన్నూరుస్వామి, రాజ, శ్రీనివాసరెడ్డి, చిదానంద, పోల్‌రెడ్డి, మంజు, ఈశ్వరరెడ్డి, గొల్లఈరన్న, భీమరెడ్డి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని పార్టీలు జతకట్టినా వైఎస్సార్‌సీపీదే విజయం

బొమ్మనహాళ్: ఎన్ని పార్టీలు, ఎన్ని జెండాలు జతకట్టినా, ఎందరితో పొత్తు పెట్టుకున్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగానే ఎన్నికల్లో పోటీకి దిగి ఘన విజయం సాధిస్తారని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేవగిరి, బండూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి రోడ్ షో నిర్వహించారు. గ్రామంలో అడుగడుగునా మెట్టుకు ప్రజలు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు నీరాజనం పలికారు. మెట్టు మాట్లాడుతూ రాయదుర్గం ప్రాంతంలో సోలార్ పవర్ ప్రాజెక్టులతో తీసుకొచ్చి పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. చేతనైంత సాయం చేయడమే తనకు తెలుసునని, హాని చేయడం తెలియదన్నారు. పార్టీలు, కులాలు, మతాలు, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ మేలు చేయాలని సీఎం జగన్ ముందుకు సాగుతున్నారన్నారు. ఈయనకు మద్దతు తెలపాల్సిన సమయం ఆసన్నమైందని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని కోరారు. పగటి వేశగాళ్ల మాయ మాటలను నమ్మొద్దని సూచించారు. అధికారం కోసం అమలుకు సాధ్యం కాని హామీలతో వస్తున్న టీడీపీ అభ్యర్థిని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ అనేక పథకాలతో పేదలకు అండగా నిలిచిందన్నారు. జగనన్నను సీఎం చేసుకునేందుకు ఫ్యాను గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, శంకరనారాయణను అనంతపురం ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక, ఎంపీటీసీ హనుమేష్, సీనియర్ నాయకులు ఎంసీహెచ్ రాజ్‌కుమార్, పయ్యావుల సత్యన్న, తిప్పేస్వామి, లక్ష్మీనారాయణ, పరమేశ్వర, హనుమన్‌గౌడ్, దేవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కందేపల్లి రమేష్, శరణప్ప గౌడ్, వెంకట్‌రెడ్డి, లింగన్న, జయరామ్‌రెడ్డి పాల్గొన్నారు.

మెట్టు ప్రచారానికి బ్రహ్మరథం

రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. టీడీపీ వైఫల్యాలను ఎండగడుతూ, వైఎస్సార్‌సీపీ చేస్తున్న మంచిని వివరిస్తూ తనదైన శైలిలో ప్రచారంలో ముందుకెళ్తున్నారు. డీ హీరేహాళ్ మండలంలోని సిద్దాపురం, సిద్దాపురం తాండా, ఓబుళాపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి రాత్రి అయినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అడుగడుగునా మెట్టు పై పూల వర్షం కురిపిస్తున్నారు. మహిళలు తిలకం దిద్ది కళశాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మెట్టు మాట్లాడారు. ఊరూరా ప్రజాభిమానం మరవలేక పోతున్నామన్నారు. ఈ ఒక్కసారి తనకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు రాయదుర్గం ప్రజలకు మంచిచేయాలన్నదే నా తపన అని, సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదన్నారు. ప్రజలంతా గొప్ప మనసుతో ఆలోచించి ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా శంఖరనారాయణలకు రెండు ఈవీఎంలలోనూ రెండు ఫ్యాన్‌గుర్తులపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

టీడీపీ అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు..

గత పదేళ్లుగా ఒకరిద్దరి గెలుపునకు తాను ఎంతో కష్టపడ్డాను.. ఇది ప్రజలంతా కళ్లారా చూశారు.. నా సహకారంతో గెలిచి, ఎదిగిన వారంతా కనీసం వయసుతో సంబంధం లేకుండా మాట్లాడుతున్నారని మెట్టు అన్నారు. తనను ఓడించడానికి తెర ముందు, తెర వెనుక కొందరు కుట్రలు చేస్తే మాత్రం ప్రజా బలం ముందు అవి నీరుగారి పోక తప్పదన్నారు. ప్రజలంతా వైఎస్సార్‌సీపీ వెంట నడుస్తున్నారన్నారు. జూన్ 4 తర్వాత సీఎంగా జగన్ రెండో సారి, ఎమ్మెల్యేగా తాను తప్పక ప్రమాణం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ ద్రోహులకు బుద్ధి చెప్పండి


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు


కణేకల్లు బస్టాండ్ మసీద్ బయట ప్రచారం చేస్తున్న కుశాల్‌రెడ్డి

కణేకల్లు: ముస్లింలకు ద్రోహం చేస్తున్న వారికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని యువనాయకుడు కుశాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం కణేకల్లులోని బస్టాండ్ మసీద్ బయట కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, కణేకల్లు వైస్ సర్పంచు పెద్దదేవర నబీషా, మైనార్టీ నాయకులు టీఎస్‌ఎస్ రౌఫ్, నాయకులు ప్రదీప్‌రెడ్డితో కలిసి కుశాల్ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు సాధత్, మాల్యం సర్మస్, లోకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని చదం గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున ,కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, బోర్‌వెల్ నాగిరెడ్డితో కలిసి మెట్టు కుశాల్‌రెడ్డి శుక్రవారం ప్రచారం చేశాడు. కార్యక్రమంలో రేకులకుంట శివారెడ్డి, బోర్‌వెల్ ఆనంద రెడ్డి స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని పడమటి కోడిపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కరణం రాహుల్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరసింహ, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

గుమ్మఘట్ట: మండలంలోని వైద్యం గుండ్లపల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో శుక్రవారం చేరారు. బేలోడు గ్రామ సర్పంచ్ కోట్ల ఉమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి,యువనాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. ప్రసాద్, తిప్పేశ్, నగేష్, చిత్తయ్య, రవి, లోకేష్, పాతలింగ, కుమార్, రాజులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.

బరి తెగిస్తున్న టీడీపీ నాయకులు


టీడీపీ నాయకుల దాడిలో గాయపడిన వెంకటేశులు

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గంలో టీడీపీ నాయకులు బరితెగిస్తున్నారు. తరచూ వైఎస్సార్‌సీపీ నాయకులపై భౌతిక దాడులకు దిగుతున్నారు. ఇటీవల పట్టణంలో టీడీపీ అభ్యర్థి అమిలినేని అనుచరులు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేసిన విషయం విదితమే. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడిపై టీడీపీ నాయకులు దాడి చేసి, గాయపరిచారు. మండలంలోని కొత్తూరు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు భారీగా జనం కలిశారు. ప్రజాధరణను చూసి ఓర్వలేక టీడీపీకి చెందిన పెద్దింటి మంజు, ఐ.లింగన్నతోపాటు మరికొందరు వైఎస్సార్‌సీపీ నాయకుడు వెంకటేశులుపై మూకుమ్మడిగా దాడికి తెగబడ్డారు. ఈదాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశులును చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో 8 కుట్లు పడినట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. కళ్యాణదుర్గంలో టీడీపీ నాయకులు బరితెగించి, అమాయకులపై దాడులకు తెగబడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి.